# బాలానంద బొమ్మల

# తెలుగు వెలుగులు



డాక్టర్ వెలగా వెంకటప్పయ్య పిహెచ్.డి

## పిల్లల బొమ్మల

# తెలుగు వెలుగులు




సంపాదకుడు

డాక్టర్ **వెలగా వెంకటప్పయ్య**



ప్రచురణ

**స్వాతి బుక్ హౌస్**

28-22-20 రెహమాన్ వీధి, అరండల్‌పేట, **విజయవాడ** 520 002

పిల్లల బొమ్మల
# తెలుగు వెలుగులు

సంపాదకుడు

ముఖ చిత్రం

లోపలి బొమ్మలు

©
విజయవాడ 520 002
సెల్ 9848082432

టైప్ సెట్టింగ్
తెనాలి.

వెల :60

ముద్రణ

విజయవాడ 520 002

## విషయ సూచిక

తెలుగు జాతిని మలుపు తిప్పిన కొన్ని సంఘటనలు 3
నన్నయ భట్టు 9
తిక్కన 10
ఎర్రాప్రెగడ 11
వేమన 12
పోతన 13
మొల్ల 14
పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 15
త్యాగయ్య 16
క్షేత్రయ్య 17
సర్ ఆర్థర్ కాటన్ 18
శాలివాహనుడు 19
అన్నమాచార్యుడు 20
సిద్ధేంద్ర యోగి 21
తానీషా 22
రామదాసు 23
రాణీ రుద్రమాంబ (రుద్రమదేవి) 24
పలనాటి బ్రహ్మనాయుడు 25
శ్రీ కృష్ణదేవరాయలు 26
ముట్నూరి కృష్ణారావు 27
పింగళి వెంకయ్య 28
సురవరం ప్రతాపరెడ్డి 29
మఖ్దుం మొహియుద్దీన్ 30
కందుకూరి వీరేశలింగం 31
అల్లూరి సీతారామరాజు 32
త్రిపురనేని రామస్వామి 33
గుర్రం జాషువా 34
గురజాడ అప్పారావు 35
శ్రీ.శ్రీ 36
సర్ సి ఆర్ రెడ్డి 37
సర్వేపల్లి రాధాకృష్ణన్ 38
బళ్ళారి రాఘవ 39
రఘుపతి వెంకటరత్నం నాయుడు 40

# తెలుగు జాతిని మలుపు తిప్పిన కొన్ని సంఘటనలు

ఎంత తగ్గించుకున్నా తెలుగుజాతికి రెండు వేల ఏళ్ళ సంవత్సరాల చరిత్ర ఉంది. ఇంత సుదీర్ఘమైన చరిత్రలో జాతిని మలుపు తిప్పిన సంఘటనలు అపారంగా ఉండవచ్చు. వాటన్నిటినీ ఇచట ఉదహరించడం సాధ్యం కాదు. ఐతే గత నూరేళ్ళ కాలంలోని ఎక్కువ సంఘటనలు గత రెండు, మూడు తరాలతో పరిచయమున్న కొన్ని ఆసక్తిదాయక సంఘటనలు మీ ముందుంచుతున్నాం.

## తెలుగు పదం పుట్టిన రోజు



క్రీ.శ. 11వ శతాబ్దారంభం నుంచీ తెలుగు పదం శాసనాలలో కనబడుతున్నదని సుప్రసిద్ధ చారిత్రక పరిశోధకులు మల్లంపల్లి సోమశేఖర శర్మగారు చెబుతారు. ఒక శాసనంలో "తెలుంగ నాడు" అనే ప్రయోగం కూడ ఉంది. అప్పటికే ఆంధ్ర, తెలింగ, తెలుంగ శబ్దాలు ఒక జాతిని, దేశాన్ని తెలిపేందుకు వాడారని తెలుస్తోంది. తొలుత ఏర్పడిన తెలుగు పదం త్రిలింగ, త్రైలింగ ఐనట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఆదికవి నన్నయ భారత అవతారికలో "తెనుంగునన్" మహాభారత రచన చేస్తున్నారని రాశారు. త్రిలింగ పదాన్ని 14వ, శతాబ్దంలో ఓరుగంటి కాకతీయ ప్రతాపరుద్రుని ఆస్థానంలో గల విద్యానాధకవి తన ప్రతాపరుద్రీయంలో ఉదహరించారు. శ్రీశైలం, కాళేశ్వరం, దాక్షారామాలలోని శివలింగాల వలన త్రిలింగ పేరు ఉదహరించారు.

## తెలుగు మహాభారత మహోదయం



1673లో జాన్ ఫ్రేయర్ అనే పోర్చుగీసు యాత్రికుడు **జెంటూ**ను తెలుగుకు పర్యాయ పదంగా వాడారు. ఎ డి క్యాంబెల్ 1816లో తెలుగు వ్యాకరణం ప్రచురిస్తూ ఇలాగే వాడారు. తదుపరి ఈ పదం వాడుక తగ్గిపోయింది. ఐతే తెలుగు పదానికి ఆంధ్ర పదం సమానార్ధకం కావడానికి కారణాలు తెలియరావడం లేదు. దీనిపై పరిశోధన జరుగవలసి ఉంది. ఏమైనప్పటికీ తెలుగు పదం వెయ్యేళ్ళ క్రితం పుట్టి నేటికీ వాడుకలో ఉంది. చాళుక్య ప్రభువు రాజరాజ నరేంద్రుని కోరికపై నన్నయ భారత ఆంధ్రీకరణకు పూనుకున్నారు. అప్పటి వరకు గల తెలుగు భాషను నన్నయ సంస్కరించారు. నవీకరించారు. వ్యాస భారతం తెలుగున రచించేందుకు పూనుకున్నారు. వేదాంతం, నీతిశాస్త్రం, సర్వలక్షణ సంగ్రహం, ఇతిహాసం, పురాణం అన్నిటి సారమే మహాభారతం. పైగా ఈ రచన జగద్ధితం అవుతుందని నన్నయభట్టు భావించారు. వర్ణాశ్రమ ధర్మాలు కలకాలం నిలవాలని తలిచారు. ఆరణ్య పర్వ చతుర్థా శ్వాసంతో నన్నయ రచన ఆగిపోయింది. తరువాత రెండు వందల సంవత్సరాల పిదప మనుమసిద్ధి రాజుకు మహామంత్రిగా నున్న తిక్కన ఏక బిగిన 15 పర్వాలు పూర్తి

చేశారు. నన్నయ, తిక్కనలు వదలిన ఆరణ్య పర్వ శేష భాగాన్ని 14వ శతాబ్దంలో ఎర్రన పూర్తి చేశారు. ఈ విధంగా తెలుగు భారత రచనకు మూడు వందల సంవత్సరాల కాలం పట్టింది. ఏడు వందల సంవత్సరాలుగా సర్వోత్తమ గ్రంథంగా, అమర కావ్యంగా నిలచి ఉంది. తదనంతర కావ్య రచనకు బాసట అయ్యింది. కనుక ఆరుద్ర అంటారు.

"ఆంధ్ర సాహితీపరులంతా
పండుగ చేసుకోదగిన రోజు
తెలుగు భారతం పుట్టిన రోజు"

అని. ఈ గడ్డపై తెలుగు జాతి బతికినంత కాలం ఆంధ్ర మహాభారత గ్రంథం ఉంటుంది జీవ నదిలా.

## తెలుగులో పుస్తకాల ముద్రణ



బెంజిమన్ షూల్జ్

తెలుగు జాతిని మలుపుతిప్పిన సంఘటనలలో పుస్తకాల ముద్రణకు సముచిత స్థానం ఉంది. జాన్ ఫ్రేయర్ అనే యాత్రికుడు 1698లో ప్రచురించిన **A New Account of India and Persia** అనే ముద్రిత గ్రంథంలో తెలుగు వాక్యాలు కనిపిస్తాయి. తదుపరి బెంజిమన్ షూల్జ్ అనే మిషనరీ బైబిల్‌ను జర్మనీ భాష నుంచి తెలుగులోకి అనువదించి, రాతప్రతి జర్మనీ తీసుకువెళ్ళి 1746, 1747లలో అచ్చేశారు. అద్దకాల పద్ధతిలో 6 పుస్తకాలు అచ్చయినాయి. 1811లో తెలుగు పుస్తకాల ముద్రణా రంగం కోల్‌కతా సమీపంలోని శ్రీరాంపూర్ (సెరాంపూర్) కు మారింది. విలియం కేరీ తెలుగు టైపులను పోత పోయించి కదిలే అచ్చుల సాయంతో మత్తయి సువార్తలను 1813లో ముద్రించాడు. తదుపరి మరికొన్ని తెలుగు గ్రంథాలు ఇచట అచ్చయినాయి. అప్పటికే చెన్నైలో ఈస్టిండియా కంపెనీ పాలన నెలకొంది. పాలితులు తెలుగు భాషను అర్థం చేసుకునే నిమిత్తం 1817 వ్యాకరణం, 1818లో విలియం బ్రౌన్ నిఘంటువులు అచ్చయినాయి. ఆ తరువాత వాచకాలు, కథల పుస్తకాల ముద్రణ జరిగింది. 1820లో ఏర్పడిన మద్రాసు స్కూల్ బుక్ సొసైటీ ప్రాచ్య విద్యా విధానానికి బదులుగా పాఠ్యాంశాలలో విజ్ఞాన శాస్త్రం, గణితం, భూగోళ విజ్ఞానం, తదితర అంశాలు ప్రవేశపెట్టారు. దీంతో అన్ని అంశాలపై గ్రంథాలు అవసరమై పుస్తకాల ప్రచురణకు మార్గం ఏర్పడింది. ప్రజలు పుస్తకాలను కొని చదువుకునేందుకు అవకాశం ఏర్పడింది. గిడుగు వెంకట రామమూర్తిగారి వ్యావహారిక భాషా ఉద్యమం అందరూ చదువుకుని ఆనందించే సరళమైన భాషను ప్రోత్సహించింది.

## ఆంధ్ర పత్రిక తోడ్పాటు

1914 నుంచి దినపత్రికగా ప్రారంభించిన **'ఆంధ్రపత్రిక'** ఆంధ్రాభ్యుదయానికి ఎనలేని కృషి చేసింది. వివిధ రంగాలతో ఆంధ్రులకు చైతన్య దీప్తి ప్రసాదించింది. ఈ పత్రిక మితవాద ధోరణిలో జాతీయోద్యమాన్ని ప్రోత్సహించింది. కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారు

ఈ పత్రికను కోరిన గ్రంథాలయాలకు ఉచితంగా పంపి, ఉద్యమానికి ఊతం ఇచ్చారు. 1910 నుంచి వెలువడిన ఉగాది సంచికలలో రాజకీయం, సాహిత్యం, చరిత్ర, చిత్రకళ రంగాలపై సచిత్రమైన సాధికారమైన వ్యాసాలుండేవి. 1902 మచిలీపట్నం నుంచి ప్రారంభమైన 'కృష్ణా పత్రిక' తెలుగు జాతిని జాగృతం చేయడంలో తనవంతు పాత్ర నిర్వహించింది. ముట్నూరి కృష్ణారావుగారి సంపాదకీయాలు దేశ పరిస్థితికి దర్పణం పట్టాయి. యువతరాన్ని ఉత్తేజపరచి, ఉగ్రూత లూగించాయి. 1938 నుంచి వెలువడుతోన్న 'ఆంధ్రప్రభ' దినపత్రికలకు నార్ల వెంకటేశ్వర రావుగారు 1942లో సంపాదకత్వ బాధ్యతలు చేపట్టాక, తెలుగు జర్నలిజాన్ని కొత్త పుంతలు తొక్కించారు. వార్తలను ఆకర్షణీయంగా రాయడంలో, అంతర్జాతీయ వార్తలను వ్యాఖ్యానించడంలో, సంపాదకీయ రచనలో, విలువలు నిలబెట్టడంలో ఒరవడి పెట్టారు.

## గోదావరి, కృష్ణ నదులపై ఆనకట్టలు

ఆంధ్ర దేశాన్ని సస్యశ్యామలం చేసిన గోదావరి, కృష్ణ ఆనకట్టల నిర్మాణ ఫలితం సర్వదా స్మరణీయం. మంచినీటిని ఆర్థర్ కాటన్ **"లిక్విడ్ గోల్డ్"** అన్నారు. గోదావరి నదిలో ఎంతో విలువైన, ప్రాణాధారమైన నీరు వృధా పోకుండా ఆనకట్ట కట్టేందుకు నాటి పాలకులైన ఈస్టిండియా కంపెనీ నిర్ణయించింది. అందుకుగాను 1847లో కాటన్ సివిల్ ఇంజనీరుగా నియమితులయ్యారు. గోదావరి ఆనకట్టను ధవళేశ్వరం వద్ద 1852లో ప్రారంభించి, 1855లో పూర్తి చేశారు. ఈ పని పూర్తికాగానే కాటన్ కృష్ణానదిపై ఆనకట్ట నిర్మించేందుకు ప్రాజెక్టు అధికారిగా నియమితులయ్యారు. కృష్ణానదిపై ఆనకట్ట నిర్మాణం 1858లో పూర్తయింది. తరువాత ఛార్లెస్ అలెగ్జాండర్ ఆర్ నేతృత్వంలో 1890 నాటికి కాలువల తవ్వకాలు పూర్తయి, నీరు వదలినట్లు తెలుస్తుంది. ఇందువల్ల ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలో లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చింది. ముక్కారు పంటలు పండి, ప్రజల ఆర్థిక, సామాజిక జీవనంలో ఎన్నో మార్పులు తెచ్చింది. రాష్ట్రం మొత్తంలోకి ఈ నాలుగు జిల్లాలు ప్రగతి పథంలో ఉండటానికి కారణం నీటి వనరులే.

ఈ రెండు ఆనకట్టలు నిర్మించక పూర్వం 1832-41 మధ్యకాలంలో ఉభయ గోదావరి జిల్లాలు, గుంటూరు జిల్లా అపారమైన కరువు పరిస్థితిని ఎదుర్కొన్నాయి. తాగేందుకు నీరు లేదు. పంటలకు నీరు లేదు. పొలాలు బీళ్ళయినాయి. పశువులకు మేత లేదు. ప్రజలు అల్లాడి ఆకులు మేశారు. గుంటూరు జిల్లాలో ఆ కాలంలో వచ్చిన కరువును ధాతకరువు అంటారు. ఈ కరువు కాలంలో తిండిలేక వేలాది మంది చనిపోయారు. ఈ పరిస్థితి నాటి కలెక్టర్లు లండన్‌లోని బ్రిటీషు ప్రభుత్వానికి విన్నవించగా ఆనకట్టల నిర్మాణాలకి అనుమతించారు. ఆనకట్టల నిర్మాణంతో సముద్రంలోకి వృధా పోతున్న నీటిని ఆనకట్ట ద్వారా అడ్డుకట్ట వేశాక ఈ ప్రాంత స్వరూపం మారిపోయింది.

## ఆంధ్ర మహాసభ

ఆంధ్రులు అంటే తెలుగు వారి ప్రత్యేకత వ్యక్తిత్వం నిలబెట్టేందుకు, వారి సర్వతోముఖాభివృద్ధికి తగిన వనరులను కల్పించేందుకు తగిన సాధన సంపత్తి సమకూర్చుకొనేందుకు ప్రత్యేకంగా ఆంధ్రులకు ఒక ప్రత్యేక రాష్ట్రం అవసరం అని భావించారు. అందుకోసం కొందరు

జాతీయవాదులు – అందు ముఖ్యంగా కొండా వెంకటప్పయ్య, న్యాపతి నారాయణరావు, చట్టి నరసింహారావుగారలు ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని గురించి సభలు, సమావేశాలలో చర్చిస్తూ వచ్చారు. ఈ ఆశయ సాధన కోసం తొలి సమావేశం బాపట్లలో 1913లో జరిగింది. అప్పట్నుంచి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం మొదలైంది. 1914 విజయవాడలో, తదుపరి వీలున్నప్పుడు ప్రత్యేక సభలు జరిగాయి. ఐతే, కాంగ్రెస్ మహాసభలు జరిగిన ప్రతిసారి ఆంధ్ర రాష్ట్ర ప్రసక్తి వస్తూనే ఉంది. 1930 నాటి సైమన్ కమీషన్ నివేదిక భాషా రాష్ట్రాలను సమర్ధించింది. 1938లో కొండా వెంకటప్పయ్య పంతులుగారు మద్రాసు శాసన సభలో ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం జరుగవలెనని ప్రవేశపెట్టిన తీర్మానం సభామోదం పొందింది. 1939లో రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభం కావడంతో సదరు తీర్మానం అమలు జరుగలేదు. ఐతే, ప్రత్యేక రాష్ట్రం కోసం ఆందోళన కొనసాగుతూనే ఉంది.

## విజ్ఞాన చంద్రికా గ్రంథమాల

తెలంగాణా ప్రాంతంలోని గ్రంథాలయోద్యమానికి తోడ్పడిన సంస్థలలో విజ్ఞాన చంద్రికా గ్రంథమాల ఎన్నదగినది. కొమర్రాజు వెంకట లక్ష్మణరావు, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, రావిచెట్టు రంగారావు, అయ్యదేవర కాళేశ్వరరావు, రాజా నాయని వెంకట రంగారావు ప్రభృతులు ఈ గ్రంథమాలను 1906లో హైదరాబాదులో ప్రారంభించారు. తెలుగునాట ప్రారంభించిన తొలి గ్రంథమాల ఇదే కావచ్చు. పిదప ఈ గ్రంథమాల చెన్నైకి మారింది. పురాణాలతో నిండుకుని ఉండే గ్రంథాలయాలలో – జనసామాన్యునికి అందుబాటులోని ప్రబంధాలు, పద్యకావ్యాలు, చక్కని తేట తెలుగులో ఈ గ్రంథమాల తరఫున వెలుగులోకి వచ్చాయి. సామాన్య ప్రజానీకానికి అవసరమైన దేశ చరిత్రలు, జీవిత చరిత్రలు, చారిత్రక నవలలు ఈ గ్రంథమాల తరఫున వెలువడ్డాయి. అంతేగాక యువజనులకు అవసరమైన పదార్ధ విజ్ఞాన శాస్త్రం, రసాయన శాస్త్రం, జంతుశాస్త్రం, భూగర్భ శాస్త్రం, అర్థశాస్త్రం – మొదలైన విషయాలపై విజ్ఞాన ప్రసారానికి అవసరమైన గ్రంథాలు వెలుగులోకి వచ్చాయి. ఈ గ్రంథమాల గ్రంథాలు వాస్తవానికి ఒక తరాన్ని ఉత్తేజపరచాయి. విజ్ఞాన చంద్రికా గ్రంథమాల వారి పుస్తకాలు గ్రంథాలయాలలో ఉంచడం ఆనాటి కార్యకర్తలు ఒక మహత్కార్యంగా భావించే వారు. అదే ఈ గ్రంథమాల ఉద్యమానికి చేకూర్చిన విజ్ఞాన చంద్రికలు.

## దేశోద్ధారక గ్రంథమాల

సుప్రసిద్ధ రచయిత వట్టికోట ఆళ్వారుస్వామిగారు 1938లో సికింద్రాబాదులో దేశోద్ధారక గ్రంథమాల స్థాపించి కథలు, కావ్యాలు, జీవిత చరిత్రలు, వైజ్ఞానిక గ్రంథాలు ప్రచురించారు. సురవరం ప్రతాపరెడ్డిగారి హైందవ ధర్మవీరులు, ప్రాథమిక స్వత్వములు, గ్రంథాలయోద్యమము, కాళోజీ నారాయణరావుగారి నా గొడవ, నేదునూరి గంగాధరంగారి సెలయేరు, ఆదిరాజు వీరభద్రరావుగారి తెలంగాణం మొదలైన జనరంజక గ్రంథాలు ప్రచురించారు. గ్రంథాలయాలలో చదువరులు పెరగడానికి ఈ గ్రంథమాల బాగా తోడ్పడింది. ఇవిగాక తెలంగాణాలో 1923లో సూర్యాపేటలో ప్రారంభమైన కృషి ప్రచారిణీ గ్రంథమాల, ఒద్దిరాజు సోదరులు ఇనుగుర్తి (మానుకోట తాలూకా)లో 1926లో ప్రారంభించిన విజ్ఞాన ప్రచారిణీ గ్రంథమాల, మాడపాటి హనుమంతరావుగారి ప్రోత్సాహంతో 1945లో ప్రారంభమైన ఆంధ్ర

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Telugu+Velugulu+Swathi+Book+House**

* * *